

28వ వార్డు భానోజినగర్‌లో అధ్వానంగా సీసీ రోడ్లు



పాత జైలు రోడ్డు నుంచి రామ్‌నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి దుస్థితి

రహదారులు బాగుపడేదెన్నడో..?



బీచ్ రోడ్డు: జీవీఎంసీ 28వ వార్డులోని రహదారుల మీద వాహనాలు నడిపేందుకు వాహన చోదకులు భయపడుతున్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా నడిపినా జారి పడటం ఖాయమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంత అధ్వానంగా ఉన్నాయి ఇక్కడి రహదారులు. ముఖ్యంగా వార్డులోని భానోజినగర్ ప్రాంత సీసీ రోడ్లు పెద్ద పెద్ద గుంతలతో నిండిపోయాయి. ఈ సమస్యపై ఏడాది కిందట వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ చర్చించారు. దీంతో రోడ్ల మరమ్మతులకు అనుమతులు జారి చేసినా టెండర్లు మాత్రం నేటికీ ప్రారంభం కాలేదు. దీంతో గోతుల రోడ్లపై రాకపోకలకు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో గుంతలు కనిపించక వాహనాలు అదుపుతప్పి జారిపడి గాయాల పాలవుతున్నారు.

ప్రారంభం కాని టెండర్ ప్రక్రియ

భానోజినగర్ ప్రజల ఇబ్బందులపై ఏడాది కిందట వార్డు కార్పొరేటర్ పల్లా అప్పలకొండ జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో చర్చించారు. దీంతో జీవీఎంసీ అధికారులు సీసీ రోడ్ల మరమ్మతుల నిమిత్తం రూ.88 లక్షలు మంజూరు చేశారు. అనంతరం జరిగిన సాధారణ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. రహదారుల మరమ్మతులకు నిధులు మంజూరు చేసి ఏడాది దాటినా ఎటువంటి టెండర్ ప్రక్రియ ప్రారంభం కాలేదు. దీంతో రోడ్లు మరింతగా అధ్వానంగా తయారవుతున్నాయి.

రోడ్ల మరమ్మతులకు ఎదురుచూపులు

కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే జనవరి నాటికి రోడ్లన్నింటికీ మరమ్మతులు చేపడతామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దీంతో తమ ప్రాంత రహదారులకు మోక్షం కలుగుతుందని ఆశించిన స్థానిక ప్రజలకు నిరాశే మిగిలింది.

దారుణంగా ప్రధాన రహదారి

28వ వార్డులోని రామ్‌నగర్ నుంచి పాత జైలు రోడ్డు వైపు వెళ్లే ప్రధాన రహదారులు దారుణంగా ఉన్నాయి. ఈ మార్గం నిరంతరం వాహనాలతో రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా ఈ మార్గంలోనే నగరానికి వచ్చే వీవీఐపీలు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డు మొత్తం రాళ్లు తేలి, గోతులు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ప్రముఖులు నివసించే దసపల్లా హిల్స్, రామ్‌నగర్, ప్రభుత్వ అతిథి గృహం(సర్క్యూట్ హౌస్) ప్రాంత రహదారుల పరిస్థితి అంతే. వీఐపీలు ప్రయాణించే ఈ మార్గం దుస్థితే ఇలా ఉంటే.. ఇక కాలనీల్లోని సీసీ రోడ్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు.

ఇప్పటివరకు 28వ వార్డులోని రోడ్ల మరమ్మతులకు పాలకులు, అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. దీంతో తమ కాలనీల రోడ్లు ఎప్పటికీ బాగుపడతాయోనని స్థానికులు ఆశగా ఎదురుచూస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణం బాగుచేయాలని కోరుతున్నారు.



కౌన్సిల్‌లో 28వ వార్డు సమస్యలపై మాట్లాడుతున్న కార్పొరేటర్ పల్లా అప్పలకొండ(ఫైల్)

అభివృద్ధికి నోచుకోని వార్డు

రహదారులన్నింటికీ మరమ్మతులు చేపడతామని మాయ మాటలు చెప్పి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పైగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన అభివృద్ధి పనుల టెండర్ ప్రక్రియలను ప్రారంభించకుండా కాలయాపన చేస్తోంది. దీంతో 28వ వార్డు అభివృద్ధికి నోచుకోవడం లేదు.

– పల్లా అప్పలకొండ,
కార్పొరేటర్, 28వ వార్డు

ఎఫెర్ట్ సమావేశానికి డాక్టర్ ఖాన్ శాస్త్రీయ కథనాలు

ఆరిలోవ: ఫ్రాన్స్‌లో జరగనున్న యూరోపియన్ ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ ఆర్థోపెడిక్ అసోసియేషన్స్ ఇన్ ఆర్థోపెడిక్ అండ్ ట్రామటాలజీ(ఈఎఫ్‌వోఆర్‌టీ-ఎఫెర్ట్) సమావేశానికి మూడు శాస్త్రీయ కథనాలు ఎంపికైనట్లు అపోలో ఆర్థోపెడిక్ వైద్య నిపుణుడు డాక్టర్ అబ్దుల్ ఖాన్ బుధవారం తెలిపారు. ఈ ఏడాది జూన్‌లో ఫ్రాన్స్‌లోని లియోన్‌లో ఎఫెర్ట్ వార్షిక సమావేశం జరగనుందన్నారు. మోకాలు, తుంటి ఆస్టియో ఆర్థరైటీస్ ప్రారంభ దశలకు ప్లేట్‌రిచ్ ప్లాస్మా, హైలురోనిక్ యాసిడ్ తదితర వాటి గురించి తాను పంపించిన కథనాలు ఎంపికయ్యాయని, ఇది అరుదైన విషయమని చెప్పారు. ఈ సందర్భంగా అపోలో వైద్యులు డాక్టర్ ఖాన్‌ను అభినందించారు.

ఇంటర్ సెకండియర్ పరీక్షలకు 13 మంది గైర్హాజరు

మద్దిలపాలెం: డాక్టర్ వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలకు 13 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ పద్మావతి తెలిపారు. జనరల్ విద్యార్థులు 245 మంది హాజరు కావాల్సి ఉండగా.. ఆరుగురు రాలేదన్నారు. ఒకేషనల్ కోర్సుల్లో 289 మందికి గాను ఏడుగురు గైర్హాజరై.. 282 మంది విద్యార్థులు పరీక్ష రాశారని చెప్పారు. పరీక్ష కేంద్రంలో మొత్తం 534 మంది పరీక్షకు రావాల్సి ఉండగా.. 13 మంది గైర్హాజరయ్యారన్నారు.

వీసీని కలిసిన ఆచార్యులు

విశాఖ విద్య: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్‌ను ఏయూ మాజీ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు, ఐఐపీఈ పూర్వ సంచాలకుడు ఆచార్య వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్‌లు అభినందించారు. కార్యాలయంలో బుధవారం వారు వీసీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయిలో పేరుగాంచిన ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కళాప్రవీణ బండారు చిట్టిబాబు మృతికి సంతాపం



బండారు చిట్టిబాబు(ఫైల్)

మద్దిలపాలెం: లలిత సంగీతానికి జీవం పోసిన మహోన్నత వ్యక్తి బండారు చిట్టిబాబు మరణం సంగీత ప్రపంచానికే తీరని లోటని ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు బుధవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. స్వతహాగా చిన్న తనంలోనే హార్మోనియం పట్టుకున్న బండారు ఆకాశవాణి ఏ-గ్రేడ్ కళాకారుడిగా ఎంతో మందికి సంగీత జీవితాన్ని ప్రసాదించారన్నారు. ఆకాశవాణిలో వెయ్యికి పైగా లలిత గీతాలకు బాణీలు సమకూర్చిన చిట్టిబాబు.. కళాప్రవీణ వంటి ఎన్నో బిరుదులు, అవార్డులు అందుకున్నారని తెలిపారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళంలో ఆయన జన్మించడం సంతోషదాయకమన్నారు. బండారు సంగీతం అందించిన ఎన్నో గీతాలు జనం మదిలో చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

ఎండీ నజీర్‌కు ఎమ్మెల్సీగా అవకాశమివ్వాలి



ర్యాలీలో పాల్గొన్న ఆరిలోవ గరీబ్ నవాజ్ మసీదు సభ్యులు

ఆరిలోవ: ముస్లిం మైనారిటీకి చెందిన ఎండీ నజీర్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం ఆరిలోవలో గరీబ్ నవాజ్ మసీదుకు చెందిన ముస్లింలు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ ప్రెసిడెంట్ జుబేర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 6 లక్షల మంది ముస్లింలు ఉన్నారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖకు చెందిన నజీర్‌కు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ముస్తఫా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాలేషా, మసీదు పెద్దలు పాల్గొన్నారు.

సమన్వయంతో సమాచార మార్పిడి జరగాలి



మాట్లాడుతున్న ఏడీజీ రాజిందర్ చౌదరి

బీచ్‌రోడ్డు: వివిధ ప్రభుత్వ రంగ సంస్థల మధ్య మెరుగైన సమన్వయం-సమాచార మార్పిడితో కమ్యూనికేషన్‌లో అవాంతరాలు-ప్రతికూల వార్తలను తగ్గించేందుకు దోహదపడాలని పీఐబీ ఏపీ రీజియన్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజిందర్ చౌదరి సూచించారు. సిరిపురంలోని ఆల్ ఇండియా రేడియో కేంద్రంలో బుధవారం ఇంటర్ మీడియా పబ్లిసిటీ కో ఆర్డినేషన్ కమిటీ(ఐఎంపీసీసీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర మీడియా విభాగాలు, ప్రభుత్వ రంగ విభాగాలు ప్రతి సంస్థలో చేపడుతున్న వివిధ కార్యకలాపాలు, చొరవలను చాటి చెప్పడం కూడా ఈ సమావేశం లక్ష్యమన్నారు. మంచి పీఆర్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరముందని చెప్పారు. ప్రజలకు తెలియజెప్పాల్సిన వివిధ కార్యకలాపాల కోసం మీడియాను మరింత చేరువ చేయాలన్నారు. ఇందుకోసం నిర్దిష్ట ప్రాజెక్టులకు ప్రెస్ టూర్‌లు వంటివి విలువైన విధానంగా ఉంటాయని సూచించారు. స్థానిక మీడియా యూనిట్లు, దూరదర్శన్, డీపీఆర్, ఎన్‌టీపీసీ, హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, ఇండియా పోస్ట్, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, ఆల్ ఇండియా రేడియో మొదలైన కేంద్ర ప్రభుత్వ విభాగాల అధిపతులు, ప్రతినిధులు ఐఎంపీసీసీ సమావేశంలో పాల్గొన్నారు. విభాగాల ప్రతినిధులు ఐఎంపీసీసీ సభ్యులు తెలుసుకోవలసిన-ప్రోత్సహించాల్సిన ముఖ్యమైన అంశాలు, సంఘటనలపై విలువైన అభిప్రాయాలు, అనుభవాలను పంచుకున్నారు.

ప్రధాని వెబినార్‌లో ఏయూ వీసీ



వెబినార్‌లో ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ



వెబినార్‌లో పాల్గొన్న ఏయూ వీసీ రాజశేఖర్

విశాఖ విద్య: కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అనంతరం విభిన్న అంశాలపై వర్చువల్ సమావేశాలు జరుపుతోంది. దీనిలో భాగంగా బుధవారం డీఎస్‌టీ, యూజీసీ తదితర విభాగాలు సంయుక్తంగా ఉపాధి కల్పనపై వెబినార్ నిర్వహించాయి. వర్చువల్ విధానంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఏయూ వీసీ, రిజిస్ట్రార్‌లతోపాటు డీన్‌లు కె.బసవయ్య, ఆచార్య పి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

బయోడైవర్సిటీ పార్కులో మొక్కలపై అవగాహన

బీచ్‌రోడ్డు: డాల్ఫిన్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పలు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు పెదవాల్తేరు రాణి చంద్రమణిదేవి ఆస్పత్రిలోని జీవవైవిధ్య ఉద్యానవనంలో సదస్సు నిర్వహించారు. పార్కులో సంరక్షిస్తున్న మొక్కలపై అవగాహన కల్పించారు. మొక్కల విశేషాలు, ప్రయోజనాలను పార్కు నిర్వాహకుడు డాక్టర్ రామామూర్తి విద్యార్థులకు వివరించారు. ఎడారి, ఆర్కిడ్స్, కీటక సంహారం, ఆక్సిజన్ ప్లాంట్స్, మరెన్నో అరుదైన అంతరించిపోతున్న జాతులకు చెందిన మొక్కలను ఈ పార్కులో సంరక్షిస్తున్నామని తెలిపారు. మొక్కలతోపాటు సీతాకోకచిలుకలు, పక్షులు నివసిస్తున్నాయన్నారు. సుమారు 2 వేల రకాల వివిధ జాతులకు సంబంధించి మొక్కలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా అరుదైన జపనీస్ చెర్రీ ప్రూనస్ సెర్రులాట మొక్క నాటారు. అనంతరం ఆర్సీడీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలు ఎంతో అవసరమన్నారు. ఇటీవల పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించాలంటే మొక్కల సంరక్షణ అనివార్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో ఆచార్య కామేశ్వరరావు, సొసైటీ సభ్యులు మంగతాయి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



జీవవైవిధ్య పార్క్‌లో మొక్కల విశేషాలు తెలుసుకుంటున్న విద్యార్థులు

విలువలతో కూడిన విద్య అవసరం

- అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ ఆచార్య రజని
- ఘనంగా ఇగ్నో 38వ వార్షికోత్సవం



విద్యార్థినికి డిగ్రీ పట్టా అందజేస్తున్న ఆచార్య రజని

ఎంవీపీకాలనీ: విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, విద్యా సంస్థలపై ఉందని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విశ్వవిద్యాలయం(శ్రీకాకుళం) వీసీ ఆచార్య రజని అన్నారు. ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) ప్రాంతీయ కేంద్రం 38వ వార్షికోత్సవం బుధవారం జైల్ రోడ్డు దరి విశాఖ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఇగ్నో ద్వారా ఉన్నత చదువును అభ్యసించిన విద్యార్థులకు ఇగ్నో విశాఖ ప్రాంతీయ కేంద్రం సంచాలకుడు డాక్టర్ గోనిపాటి ధర్మారావుతో కలిసి ఆమె డిగ్రీ పట్టాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆచార్య రజని మాట్లాడుతూ విద్యార్థులు నేటి ఆధునిక సమాజానికి అనుగుణంగా కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు దిశగా ముందుకు సాగాలన్నారు. ఇగ్నో ద్వారా కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పూర్వ సంచాలకుడు డాక్టర్ రాజారావు, ఉపసంచాలకుడు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ ఫిజిక్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

విశాఖ విద్య: ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బెస్ట్ ఫిజిక్ పురుషుల విభాగం క్రీడాకారుల ఎంపిక బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ తన చాంబర్లో క్రీడాకారులను అభినందించారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్.విజయమోహన్ మాట్లాడుతూ బెస్ట్ ఫిజిక్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలు కోచి కేరళ శంకరాచార్య యూనివర్సిటీలో ఈ నెల 7 నుంచి 9 వరకు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక వ్యక్తి అదృశ్యం

బీచ్‌రోడ్డు: అప్పుల బాధలు తట్టుకోలేక ఒక వ్యక్తి ఇంటి నుంచి అదృశ్యమైనట్లు మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. సిరిపురంలో నివసిస్తున్న ప్రవీణ్ అనే వ్యక్తి బుధవారం ఉదయం ఇంటి నుంచి బయటకి వెళ్లిపోయాడు. తాను అప్పులు తట్టుకోలేక వెళ్లిపోతున్నట్లు భార్యకు మెసేజ్ చేశాడు. దీనిపై ఆమె త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు వ్యవస్థాపకులుగా ఎదగాలి

దాబాగార్డెన్స్: విద్యార్థులు చదువుతోపాటు పలు రంగాల్లో రాణించి వ్యవస్థాపకులుగా ఎదగాలని విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల పిలుపునిచ్చారు. కళాశాల వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం వుమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఇన్ ఆర్గానిక్ ఫార్మింగ్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ టీఎంఎ నివేదిత కన్వీనర్‌గా వ్యవహరించిన కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్ డాక్టర్ హరీష్ మోహన్ ఆర్గానిక్ ఫార్మింగ్ ప్రాముఖ్యత, ఏ విధంగా ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదగాలి, అందుకు చేయాల్సిన కృషి తదితర అంశాలను సోదాహరణంగా వివరించారు. కార్యక్రమంలో వృక్షశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ జె.లావణ్య, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.


రామ్మోహన్‌రావు సేవలు చిరస్మరణీయం



రామ్మోహన్‌రావు చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న మోహన్, ఇతర నాయకులు

మద్దిలపాలెం: కార్మికుల ఆశాజ్యోతి, కార్మిక, ఉద్యోగుల భద్రతకు విశేష కృషిచేసిన నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకుడు, రాజీవ్ రత్న అవార్డు గ్రహీత పెండ్యాల రామ్మోహన్ రావు సేవలు చిరస్మరణీయమని ఎన్ఎంయూఏ రాష్ట్ర కోశాధికారి పి.వి.వి.మోహన్ అన్నారు. రామ్మోహన్‌రావు 20వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక రామ్మోహన్ భవన్‌లో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ రామ్మోహన్‌రావు కార్మికులకు చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను పునికిపుచ్చుకున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.రమణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావులు ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. జిల్లా చైర్మన్ ప్రాన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ఎస్.ఎన్.మూర్తి, డివిజన్ కార్యదర్శి ఎ.కె.శివాజీ, మద్దిలపాలెం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ఈశ్వరరావు, పి.చిన్నా, ట్రాఫిక్ గ్యారేజీ ఉద్యోగులు, మహిళలు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత శిబిరంలో ఏయూ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఏయూ వీసీ రాజశేఖర్

విశాఖ విద్య: కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భువనేశ్వర్‌లోని ఎస్‌వోఏ యూనివర్సిటీలో ఇటీవల నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎనిమిది మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఒక ప్రోగ్రాం అధికారి పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో 11 రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనగా.. ఏయూ వలంటీర్ల బృందానికి బృంద నృత్యంలో ప్రథమ బహుమతి లభించింది. డిబేట్ పోటీలో వై.సాయి ప్రణతి మొదటి బహుమతి, వ్యాస రచనలో కె.లక్ష్మీ ప్రసన్న రెండో బహుమతి సాధించారు. ఈ సందర్భంగా బుధవారం ఏయూ వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ తన కార్యాలయంలో జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లను, పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాల్లో పాల్గొని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.

IN THE HONOURABLE COURT OF THE 2ND ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

I.P.43/2024

Between :
Narikelapu Venkata Ramana .... Petitioner
And :
Polipalli Yella Rao and 26 Others .... Respondents

PUBLIC NOTICE

S. No.	NAME OF THE CREDITOR	ADDRESS OF THE CREDITORS
1.	Polipalli Yella Rao	Chalapathinagar, Visalakshi Nagar, Visakhapatnam -530 043
2.	Kotyada Bhaskara Rao	Plot No.12, D.No.10-184, SKML Colony, Visalakshi Nagar, Visakhapatnam -530 043
3.	Mangam Apparao	Srinivasu Sondy Apartment, Veterinary Colony, Visalakshi Nagar, Visakhapatnam -530 043
4.	Kalla Narayanarao	D.No. 285/9, Chalapathinagar, Visalakshi Nagar, Visakhapatnam -530 043
5.	Thotakura Gowri Shankar	D.No. 285/9, Chalapathinagar, Visalakshi Nagar, Visakhapatnam -530 043
6.	Kalisetti Satish Kumar	D.No. 284/9, Chalapathinagar, Visalakshi Nagar, Visakhapatnam -530 043
7.	Mongana Bhaskara Rao	D.No. 10-247, Chalapathinagar, Visalakshi Nagar, Visakhapatnam -530 043
8.	Thadivalasa Bhaskara Rao	D.No. 10-251-1, G.P.T. Tower, Chalapathinagar, Visalakshi Nagar, Visakhapatnam -530 043
9.	Gundu Bhaskara Rao	D.No. 10-252, Chalapathinagar, Visalakshi Nagar, Visakhapatnam -530 043
10.	Thondrangi Mahesh	D.No. 10-252, Chalapathinagar, Visalakshi Nagar, Visakhapatnam -530 043
11.	Gowru	9/404/2, Sai Nivas Apartments, Sanjeevanagar Colony, Visalakshi Nagar, Visakhapatnam -530 043
12.	Thadivalasa Appanna	Manikanta Prince Plaza Apartment, Indiragandhi Nagar, Adarshnagar, Visakhapatnam
13.	Galavelli Venkanna	Lakshmi Narasimha Residency, Chalapathi Nagar, Visalakshi Nagar, Visakhapatnam -530 043
14.	Galavelli Daliraju	Sri Sai Ram Residency, Revenue Colony, Visalakshi Nagar, Visakhapatnam -530 043
15.	Podilapu Ravi	S.S.V. Valley Heights, Dayal Nagar, Visalakshi Nagar, Visakhapatnam -530 043
16.	Kalisetti Sai Ram	D.No. 286/4, Chalapathinagar, Visalakshi Nagar, Visakhapatnam -530 043
17.	Kalisetty Ramakrishna	D.No. 286/9, Chalapathinagar, Visalakshi Nagar, Visakhapatnam
18.	Bontha Malleswara Rao	Arunodaya School backside, Adarshnagar, Old Dairy Farm, Visakhapatnam
19.	Dharmavarapu Tavatayya	Husonpuram, Veeraghattam Mandalam, Parvathipuram, Manyam District
20.	Thadivalasa Ramana	Indiragandhi Nagar, Adarshnagar, Visakhapatnam
21.	Galavelly Appanna	Pherus Paradise Apartment, Indiranagar, Adarshnagar, Visakhapatnam
22.	Sathivada Swamy Naidu	Sanjeevaiah Nagar Colony, Visalakshi Nagar, Visakhapatnam -530 043
23.	Davala Singh Dadi Setty	Sanjeevayya Nagar Colony, Visalakshi Nagar, Visakhapatnam -530 043
24.	Smt. Lakshmi	Sanjeevayya Nagar Colony, Visalakshi Nagar, Visakhapatnam -530 043
25.	Galavelly Ganesh	Flat No. 4182, Sai Leela Apartment, B.V.K. College Down, Visalakshi Nagar, Visakhapatnam -530 043
26.	Metta Srinu	Perus Paradise, Indiragandhi Nagar, Visakhapatnam -530 040
27.	Thadivalasa Joga Rao	Prince Paradise, Indira Gandhi Nagar, Near Petrol Bunk, Visakhapatnam -530 040

(... I.P.43/2024 ... Insolvent ... 20-03-2025 ... 10.30 ...) [illegible]

THADIPARTHY ISAAC
Advocate
9-6-93/5, Sivajipalem,
Visakhapatnam-17. Ph : 96661 57514

Visakhapatnam,
Date: 05-03-2025